క్లుప్తంగా

పాలిసెట్ ఫలితాల్లో శ్రీగగన ప్రతిభ



విద్యార్థులతో శ్రీగగన విద్యాసంస్థ డైరెక్టర్ కరుణామూర్తి, అధ్యాపకులు

తిరుపతి ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని శ్రీగగన విద్యాసంస్థ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు ఆ విద్యాసంస్థ డైరెక్టర్ ఎ.కరుణామూర్తి తెలిపారు. ఈ ఫలితాల్లో ఎం.విఘ్నేష్ 120కి 86మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 3,504వ ర్యాంకు, పి.యతీష్‌రాజ్ 78 మార్కులతో రాష్ట్రస్థాయి 5,666వ ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు హాజరైన తమ విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

ప్రశాంతమైన పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఆర్‌ఓ అదితి సింగ్

తిరుపతి తుడా: నగరంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ తెలిపారు. తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల13న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తెలిపారు. ఈ కేంద్రాల పరిధిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం వరకు ఎన్నికల డ్యూటీ ఓటర్లు 3545 మంది, ఎమర్జెన్సీ సర్వీసుల ఓటర్లు 99 మంది పోస్టల్ బ్యాలెట్, 84 మంది హోమ్ ఓటింగ్‌ను ఉపయోగించుకున్నామని చెప్పారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,02,503 మంది ఓటర్లుగా వున్నారని, ఇందులో 1,52,622 మంది స్త్రీలు, 1,49,846 మంది పురుషులు, ఇతరులు 35 మంది ఓటర్లుగా ఉన్నారని ఎన్నికల అధికారి తెలిపారు. ఫోన్ నెంబర్ అసెంబ్లీ పరిధిలో మొత్తం 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 323 మంది ప్రిసైడింగ్ అధికారులు, 314 మంది ఏపీఓలుగా, 1231 మంది ఓపీఓలుగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా 128 మంది మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. 274 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రంలోను, బయట కూడా వీడియోలు చిత్రీకరించేలా ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్లు తమ గుర్తింపు కార్డులతో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

మోహిత్ అన్నను ఆశీర్వదించండి



ఉదయమాణిక్యంలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి అభ్యర్థించారు. బుధవారం ఎర్రావారిపాళెం మండలం ఉదయమాణిక్యం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మోహిత్ అన్నను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత పెదనాన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలకు దక్కుతుందన్నారు. చేసిన సాయం, అభివృద్ధిని చూసి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని వృద్ధురాలి మృతి

పాకాల: రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. బుధవారం స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు దామలచెరువు పంచాయతీ పోలిశెట్టివారిపల్లి గ్రామానికి చెందిన నరసమ్మ(90) చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారిపై దామలచెరువు వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసమ్మ తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఆమెను పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నరసమ్మ మృతి చెందింది. ఎస్ఐ మహేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిస్వార్థానికి నిలువుటద్దం భూమన

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి కుటుంబం నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దమని, వారిపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం దారుణమని తిరుపతి నగరవాసులు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ఆధ్యాత్మిక నగరానికి పవన్ కల్యాణ్ రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో మంగళవారం ప్రచారం నిమిత్త వచ్చిన చంద్రబాబు అండ్ కో దైవసేవలో ఉన్న భూమన కుటుంబంపై అసత్యాలు ప్రచారం చేసి, ప్రజలను మభ్యపెట్టే యత్నం ఫలించలేదన్నారు. ప్రజలకు తాము ఏం చేస్తామో స్పష్టంగా చెప్పకుండా భూమన కరుణాకరరెడ్డిని టార్గెట్ చేయడంతోనే వారు ఓటమిని అంగీకరించారన్నారు. – తిరుపతి సిటీ

- దైవసేవకులపై నిరాధార ఆరోపణలు అవాస్తవం
- కూటమి నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు
- రాజకీయ పరిపక్వత లేని వ్యక్తి పవన్
- బాబు, పవన్‌లపై మండిపడుతున్న నగరవాసులు

బాబు, పవన్‌లకు మతిభ్రమించింది



చంద్రబాబు, పవన్‌కు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. పూనకంతో ఊగుతూ పిచ్చికుక్కలా ప్రవర్తించడం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం. తాను తిరుపతిని అభివృద్ధి చేశానంటూ ప్రగల్భాలు పలకడంలో నిజం లేదని బాబుకు తెలుసు. కానీ ఎన్నికల సమయంలో ప్రజలను ఎలాగైనా మభ్యపెట్టాలనే ఉద్దేశంతో అసత్య ప్రచారాలకు తెర లేపారు. నగర ప్రజలు విజ్ఞులు సమయం ఆసన్నమవుతోంది. కూటమి వికృత చేష్టలకు గట్టిగా ప్రజలు బుద్ధి చెప్పనున్నారు.

– కె.మురళీరెడ్డి, వైఎస్సార్ టీయూసీ, స్టేట్ జనరల్ సెక్రటరీ, తిరుపతి

ఎన్నడూ లేని అభివృద్ధి నగరంలో కనిపించ లేదా!



గత 70ఏళ్లుగా తిరుపతి ఎక్కడవేసి గొంగడి అక్కడ వేసినట్లుగా ఉండేది, 18మాస్టర్ ప్లాన్‌రోడ్లు, ఫ్లైఓవర్లు, నగర సుందరీకరణ భూమన అభినయ్ చేసిన అభివృద్ధి కాదా.. చంద్రబాబు కంటికి పచ్చ కామెర్లు వచ్చినట్లు ఉంది. తాను తిరుపతిలోనే పుట్టానని, నగరంలోని ప్రతి గల్లీ తెలుసు అంటూ చెబుతున్న బాబు, 14ఏళ్లు సీఎంగా ఉండి ఏమి సాధించావు. కొర్లగుంట రోడ్డు నేడు జాతీయ రహదారిని తలపిస్తోంది. నేడు ఆ ప్రాంత ప్రజలు ఇంతటి అభివృద్ధిని చూడలేదని ముక్కున వేలు వేసుకుంటున్నారు.

– వి రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ టీచర్, తిరుపతి

దైవ సేవకులపై నిందలా



ఆధ్యాత్మిక నగరంగా నేడు తిరుపతి అభివృద్ధి చెందుతోంది. ఇందులో భూమన కుటుంబం పాత్ర కీలకం. శ్రీవారి ఉద్యోగులకు ఆయన చేసిన మేలు గతంలో ఏ నాయకుడూ చేయలేదు. ఇంటి స్థలాలతో పాటు, జీతాలు పెద్ద ఎత్తున పెంచారు. టీడీపీ పాలనలో అవినీతి, లంచగొండితనం నగరంలో రాజ్యమేలింది. ఐదేళ్లుగా అటువంటి పదాలే వినపడడం లేదు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రజాసేవే పరమావధిగా భూమన కరుణాకరరెడ్డి, ఆయన కుమారుడు భూమన అభినయ్ సేవ చేస్తుంటే తిరుపతిలో దొంగలు పడ్డారంటూ మతిభ్రమించి మాట్లాడడం దారుణం.

– ఆర్.లలిత, గృహిణి, తిరుపతి

ఓటమి భయం స్పష్టంగా కనబడుతోంది



ప్రచార సభలో చంద్రబాబు, పవన్‌లు చేసిన ప్రసంగం తిరుపతివాసులను నిరాశపరిచింది. వారి ప్రసంగాన్ని విన్న సాక్షాత్తు జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైతం అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు తాము ఏం చేస్తామో చెప్పకుండా భూమన కుటుంబాన్ని తిట్టడానికే తిరుపతికి వచ్చినట్లు వారి ప్రసంగం సాగింది. పవన్ వికృత చేష్టలు చూసి సామాన్య ప్రజానీకం నవ్వుకుంటున్నారు. పిచ్చిపట్టిన వ్యక్తిలా మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్‌ను ప్రజలకు ఏం చేయలేడు అనే అపనమ్మకం ఏర్పడింది.

– ఆర్.యశోద, ఎర్రమిట్ట, తిరుపతి

దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం



దేశ చరిత్రలో ఇటువంటి రాజకీయ నాయకులను ప్రజలు చూసి ఉండరు. సమాజం నవ్వుకుంటుందేమో అనే కనీస జ్ఞానం లేకుండా నిందలు మోపి లబ్ధి పొందాలని చూడడం బాబుఅండ్‌కోకే చెల్లుతుంది. గతంలో మహిళలకు రుణమాఫీ అంటూ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అంటూ దారుణంగా మోసం చేసిన బాబు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందు వస్తున్నాడో అర్థం కావడం లేదు. రానున్న ఎన్నికలు బాబు, పవన్‌కు రాజకీయ సమాధి కట్టనున్నాయి.

– గల్లా కవిత, గృహిణి, తిరుపతి

బాబుకు ఇవే చివరి ఎన్నికలు



చంద్రబాబును 2019లోనే ప్రజలు పక్కన పెట్టారు. ఆయన అబద్ధపు హామీలతో ప్రజలను నిలువునా ముంచారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కుమారుడు అభియ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని తిరుపతి ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. ఆ కుటుంబం ప్రజాసేవకే అంకితమైంది. శ్రీవారి హుండీ దోచుకుంది చంద్రబాబే. అందుకే ఆయనకు అలిపిరిలో దేవుడు తగిన శాస్తి చేశాడు. రానున్న ఎన్నికలలో ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పనున్నారు. తిరుపతిలో రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్న ఆరణి శ్రీనివాసులుకు డిపాజిట్ గల్లంతు తప్పదు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు.

– విజయలక్ష్మీ, గృహిణి, తిరుపతి

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరినవారితో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- టీడీపీని వీడిన 5 కుటుంబాలు
- స్వాగతించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. సేవా దృక్పథం కలిగిన చెవిరెడ్డి కుటుంబం, యువ కెరటం, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మద్దతుగా నిలిచేందుకు తరలివస్తున్నారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని అనుప్పల్లి పంచాయతీలో 5 కుటుంబాలు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నాయి. పల్లెల ప్రగతికి, ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నిరంతరం అందుబాటులో ఉండే యువ నాయకుడు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట నడిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మే 13వ తేదీన ఈవీఎం వరుస నంబర్ – 1లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు. చెవిరెడ్డి కుటుంబం, వైఎస్ఆర్ సీపీ పాలనపై ఎంతో అభిమానం, నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామంటూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భరోసా కల్పించారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో.. జల్లా సిద్ధయ్య యాదవ్, జల్లా రామకృష్ణయ్య యాదవ్, జవ్వాది కృష్ణయ్య యాదవ్, ఆరుపల్లి కృష్ణమూర్తి యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబ యాదవ్, మండల కన్వీనర్ ఎద్దు ల చంద్రశేఖర్‌రెడ్డి, మల్లయ్య, గురుస్వామి, చంద్ర, చిరంజీవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే ఆదర్శం తిరుపతి అభివృద్ధి



27వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ శిరీష

తిరుపతి మంగళం: ఎక్కడా జరగనంతగా తిరుపతిలో జరిగిన అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష సగర్వంగా తెలిపారు. తిరుపతి 27వ డివిజన్‌లో బుధవారం మేయర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమన కుటుంబం చేస్తున్న మంచి, అభినయ్ చేసిన అభివృద్ధిని చూసి తిరుపతి నగర ప్రజలు అభినయ్‌ని ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. డిప్యూటీ మేయర్‌గా తిరుపతి అభివృద్ధికి నిరంతరం కృషి చేసే అభినయ్ వంటి యువనాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా 2లక్షల మందికి సంక్షేమ పథకాలు అందేలా చేశారన్నారు. మాజీ టౌన్‌బ్యాంక్ చైర్మన్ తొండమనాటి వెంకటేష్‌రెడ్డి, పార్టీ నాయకులు తులసీయాదవ్, చింతా రమేష్‌యాదవ్, గీతాయాదవ్ పాల్గొన్నారు.

కూటమికి ఓటు వేస్తే ముస్లింల బతుకులు నాశనం

- వైఎస్సార్ సీపీకి ఓటుతో ముస్లింల సంక్షేమం
- ముస్లిం మైనారిటీ నేతల పిలుపు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

తిరుపతి కల్చరల్: ముస్లింలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తూ బీజేపీ నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేసి నాశనం చేసేందుకు ప్రయత్నిస్తుంటే, ఆ పార్టీతో పొత్తుతో కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తమను దగా చేయడమేనని, అలాంటి కూటమికి ఓటు వేయబోమని మైనారిటీ నేతలు స్పష్టం చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ ముస్లింలపై కూటమి నేతల దుర్మార్గపు కుట్రల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ముస్లిం తోఫా పేరుతో సేమియా, చక్కెర, నెయ్యి మైనారిటీల మొహాన విదిల్చి మోసం చేసిన విషయాన్ని యావత్ ముస్లిం జాతి గుర్తించుకోవాలన్నారు. అధికారమే లక్ష్యంగా కుట్రలు, కుతంత్రాలతో దుర్మార్గపు రాజకీయ ఎత్తుగడలు వేస్తున్న కూటమిని నమ్మితే ముస్లింల జీవితాలు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందన్నారు. ఐదేళ్లుగా ముస్లింలను అక్కున చేర్చుకొని వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. కూటమికి ఓటు వేస్తే ద్రోహం, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వృథా, వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తే న్యాయమన్న విషయాన్ని ముస్లిం మైనారిటీలు గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముస్లిం మైనారిటీ నాయకులు గఫూర్, ఎస్.అన్వర్, షరీఫ్, నిషాన్, ముత్తవల్లి ఏజీకే మాలిక్ పాల్గొన్నారు.

ఎంసీబీ ట్రిప్ కావడంతోనే వీధి దీపాలు వెలగలేదు

తిరుపతి రూరల్: తిరుపతి పట్టణ పరిధిలోని మంగళం రోడ్డులో వీధి దీపాల నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని, ఎంసీబీ ట్రిప్ అయిన కారణంగా వీధి దీపాలు కొంత సమయం వెలగలేదని ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ ఎస్ఈ ఎం.కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తిరుపతి పట్టణ పరిధిలో మంగళవారం రాత్రి రోడ్ షో నిర్వహిస్తున్న సమయంలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఆయన స్పందించారు. లీలామహల్ ప్రాంతంలో వీధి దీపాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎంసీబీ ట్రిప్ అవడంతో కొంత సమయంపాటు వెలగలేదని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే సమస్యను గుర్తించి వీధి దీపాలను ఆన్ చేశారని, లీలామహల్ మినహా రోడ్ షో కొనసాగిన మిగిలిన ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయని వివరించారు. రోడ్ షో నిర్వహణ సమయంలో విద్యుత్ శాఖ నుంచి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు 1912కు కాల్ చేసి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు. అనంతరం వారిని ఆయన అభినందించారు.

కూటమి కరోనా కన్నా ప్రమాదకరం

- మంత్రి పెద్దిరెడ్డిని విమర్శిస్తే ఖబడ్దార్
- వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం నేతలు హెచ్చరిక



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు

తిరుపతి కల్చరల్: రాజకీయ నీతి లేకుండా ఏర్పాటైన జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి కరోనా కన్నా ప్రమాదకరంగా మారుతోందని వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు ధ్వజమెత్తారు. బుధవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి నేతల దుర్మార్గపు దూషణలను ఎండగడుతూ మండిపడ్డారు. ప్రజలకు చేసిన మేలు ఏమీ లేకపోవడంతో ప్రజా క్షేత్రంలో అధికార పార్టీపై దుర్మార్గపు విమర్శలు చేయడం కూటమి నేతల దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గతంలో సీఎంగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ కుట్రలతో రాష్ట్రాన్ని విడగొట్టారన్నారు. రాజకీయ స్వార్థం కోసం కూటమితో జతకట్టిన నల్లారి పుంగనూరు సభలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం హేయమన్నారు. జిల్లాలో మచ్చలేని నాయకుడిగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న ఘనత మంత్రి పెద్దిరెడ్డిదేనన్నారు. వాస్తవాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం ఖబడ్దార్ నల్లారి అని హెచ్చరించారు. తీరు మారకుంటే బడుగు, బలహీనవర్గాల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ మహిళా నేతలు డాక్టర్ మస్తానమ్మ, కసిరెడ్డి లలితమ్మ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, ఆర్.షరీఫ్, నాగేంద్ర ,నాగయ్య పాల్గొన్నారు.

అభినయ్ గెలుపుతో సంక్షేమాభివృద్ధి



మాట్లాడుతున్న ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య

తిరుపతి కల్చరల్: డెప్యూటీ మేయర్‌గా కనివినీ ఎరుగని రీతిలో తిరుపతి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భూమన అభినయ్‌ను గెలిపించుకుంటే ప్రజా సంక్షేమం, నగర అభివృద్ధి మరింత సుసాధ్యమవుతుందని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య స్పష్టం చేశారు. బుధవారం ఐక్య దళిత మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు 99 శాతం హామీలు అమలు చేసి, ప్రజా సంక్షేమ పాలన అందించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చి వారి మన్ననలు అందుకున్నారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. తండ్రి ఆశయ స్ఫూర్తితో గతంలో ఎవరూ చేసిన విధంగా అభినయ్ మూడేళ్లలో అభివృద్ధిని పరుగులు తీయించారన్నారు. తాము చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తించి తమను ఆదరించాలని కోరుతున్న భూమన కుటుంబానికి తిరుపతిలోని దళిత వర్గాలన్నీ అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య దళిత మహానాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, గంగయ్య, నాయకులు ప్రభాకర్, దయానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగం ఆరణీ...



మాట్లాడుతున్న వైఎస్సార్ టీయూసీ జోనల్ ఇన్‌చార్జ్ నారపరెడ్డి రాజారెడ్డి

- మేం నిజమైన భూమన అభిమానులం
- వైఎస్సార్ సీపీ కార్యకర్తలం
- వైఎస్సార్ టీయూసీ జోనల్ ఇన్‌చార్జ్ రాజారెడ్డి వెల్లడి

తిరుపతి కల్చరల్: ప్రలోభాలకు లొంగేవారం కాదని, నిజమైన భూమన అభిమానులం, వైఎస్సార్ సీపీ నాయకులమని వైఎస్సార్ టీయూ జోనల్ ఇన్‌చార్జ్ నారపరెడ్డి రాజారెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం ప్రెస్‌క్లబ్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలో అభ్యర్థులే లేనట్లు చిత్తూరు నుంచి దిగుమతి చేసుకొని తిరుపతిని కలుషితం చేస్తున్నారని విమర్శించారు. చిత్తూరు రౌడీ సంస్కృతిని తిరుపతిలో ప్రవేశపెట్టి అక్రమంగా గెలవాలని చేసే కుట్రలను తిరుపతి ప్రజలు వ్యతిరేకిస్తూ ఛీ కొడుతున్నారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ధన బలాన్ని ఎరచూపి వైఎస్సార్ సీపీ నాయకులను, కార్యకర్తలను జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రలోభాలకు గురిచేయడం సిగ్గు చేటన్నారు. తనకు కూడా అనేక సార్లు ఫోన్ చేసి ఓటు వేయమని, వేయించాలని ప్రలోభ పెట్టారని ఈ సందర్భంగా తెలిపారు. నమ్మించి దగా చేసే నైజం జనసేన సంస్కృతి అని, ప్రలోభాలకు వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు లొంగరన స్పష్టం చేశారు. అక్కున చేర్చుకుని ఆదరించే భూమన కుటుంబం కోసం సైన్యంలా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆరణి ఫోన్ చేసి ప్రలోభపెట్టిన ఆడియోని రాజారెడ్డి మీడియాకు వినిపించారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకోవాలనే జనసేన, టీడీపీల నాటకాన్ని ప్రజలు విశ్వసించరన్నారు. సంక్షేమ ఫలాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, సంక్షేమ పథకాలను మరింత రెట్టింపు చేశారని తెలిపారు. ఇదే తరహాలో తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరుతున్న ప్రజా నేతలు, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తి అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు షేక్ మహ్మద్ రఫీ, తిరుమలరెడ్డి, రాగాల చంద్రశేఖర్, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీరామానుజార్యుల అవతారోత్సవాలు

తిరుపతి కల్చరల్: టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమాచార్య కళా మందిరంలో ఈ నెల 10వ తేదీ శుక్రవారం నుంచి 12వ తేదీ వరకు శ్రీభగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు శ్రీభగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సులు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తొలి రోజు 10వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు తిరుమల శ్రీపెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామివారి మంగళాశాసనాలతో శ్రీరామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాథన్ శ్రీరామానుజ వైభవంపై ఉపన్యసిస్తారు. తర్వాత తిరుపతికి చెందిన రేవతి బృందం భక్తి సంగీత కార్యక్రమం చేపట్టనున్నారు.

క్లుప్తంగా

టిప్పర్ ఢీకొని వృద్ధురాలి మృతి



పాకాల: రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. బుధవారం స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు దామలచెరువు పంచాయతీ పోలిశెట్టివారిపల్లి గ్రామానికి చెందిన నరసమ్మ(90) చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారిపై దామలచెరువు వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసమ్మ తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఆమెను పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నరసమ్మ మృతి చెందింది. ఎస్ఐ మహేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభినయ్ గెలుపుతో సంక్షేమాభివృద్ధి



మాట్లాడుతున్న ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య

తిరుపతి కల్చరల్: డెప్యూటీ మేయర్‌గా కనివినీ ఎరుగని రీతిలో తిరుపతి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భూమన అభినయ్‌ను గెలిపించుకుంటే ప్రజా సంక్షేమం, నగర అభివృద్ధి మరింత సుసాధ్యమవుతుందని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య స్పష్టం చేశారు. బుధవారం ఐక్య దళిత మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు 99 శాతం హామీలు అమలు చేసి, ప్రజా సంక్షేమ పాలన అందించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చి వారి మన్ననలు అందుకున్నారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. తండ్రి ఆశయ స్ఫూర్తితో గతంలో ఎవరూ చేసిన విధంగా అభినయ్ మూడేళ్లలో అభివృద్ధిని పరుగులు తీయించారన్నారు. తాము చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తించి తమను ఆదరించాలని కోరుతున్న భూమన కుటుంబానికి తిరుపతిలోని దళిత వర్గాలన్నీ అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య దళిత మహానాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, గంగయ్య, నాయకులు ప్రభాకర్, దయానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంసీబీ ట్రిప్ కావడంతో వీధి దీపాలు వెలగలేదు

తిరుపతి రూరల్: తిరుపతి పట్టణ పరిధిలోని మంగళం రోడ్డులో వీధి దీపాల నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని, ఎంసీబీ ట్రిప్ అయిన కారణంగా వీధి దీపాలు కొంత సమయం వెలగలేదని ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ ఎస్ఈ ఎం.కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తిరుపతి పట్టణ పరిధిలో మంగళవారం రాత్రి రోడ్ షో నిర్వహిస్తున్న సమయంలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఆయన స్పందించారు. లీలామహల్ ప్రాంతంలో వీధి దీపాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎంసీబీ ట్రిప్ అవడంతో కొంత సమయంపాటు వెలగలేదని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే సమస్యను గుర్తించి వీధి దీపాలను ఆన్ చేశారని, లీలామహల్ మినహా రోడ్ షో కొనసాగిన మిగిలిన ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయని వివరించారు. రోడ్ షో నిర్వహణ సమయంలో విద్యుత్ శాఖ నుంచి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు 1912కు కాల్ చేసి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు.

రాష్ట్రానికే ఆదర్శం తిరుపతి అభివృద్ధి



27వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ శిరీష

తిరుపతి మంగళం: ఎక్కడా జరగనంతగా తిరుపతిలో జరిగిన అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష సగర్వంగా తెలిపారు. తిరుపతి 27వ డివిజన్‌లో బుధవారం మేయర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమన కుటుంబం చేస్తున్న మంచి, అభినయ్ చేసిన అభివృద్ధిని చూసి తిరుపతి నగర ప్రజలు అభినయ్‌ని ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. డిప్యూటీ మేయర్‌గా తిరుపతి అభివృద్ధికి నిరంతరం కృషి చేసే అభినయ్ వంటి యువనాయకుడిని ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలన్నారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా 2లక్షల మందికి సంక్షేమ పథకాలు అందేలా చేశారన్నారు. మాజీ టౌన్‌బ్యాంక్ చైర్మన్ తొండమనాటి వెంకటేష్‌రెడ్డి, పార్టీ నాయకులు తులసీయాదవ్, చింతా రమేష్‌యాదవ్, గీతాయాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వైఎస్‌ఆర్ సీపీలో చేరినవారితో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- టీడీపీని వీడిన 5 కుటుంబాలు
- స్వాగతించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలం టీడీపీ నుంచి వైఎస్‌ఆర్ సీపీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. సేవా దృక్పథం కలిగిన చెవిరెడ్డి కుటుంబం, యువ కెరటం, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మద్దతుగా నిలిచేందుకు తరలివస్తున్నారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని అనుప్పల్లి పంచాయతీలో 5 కుటుంబాలు వైఎస్‌ఆర్ సీపీ కండువాలు కప్పుకున్నాయి. పల్లెల ప్రగతికి, ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నిరంతరం అందుబాటులో ఉండే యువ నాయకుడు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట నడిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మే 13వ తేదీన ఈవీఎం వరుస నంబర్ – 1లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు. చెవిరెడ్డి కుటుంబం, వైఎస్‌ఆర్ సీపీ పాలనపై ఎంతో అభిమానం, నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామంటూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భరోసా కల్పించారు. వైఎస్‌ఆర్ సీపీలో చేరిన వారిలో.. జల్లా సిద్ధయ్య యాదవ్, జల్లా రామకృష్ణయ్య యాదవ్, జవ్వాది కృష్ణయ్య యాదవ్, ఆరుపల్లి కృష్ణమూర్తి యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబ యాదవ్, మండల కన్వీనర్ ఎద్దు ల చంద్రశేఖర్‌రెడ్డి, మల్లయ్య, గురుస్వామి, చంద్ర, చిరంజీవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోహిత్ అన్నను ఆశీర్వదించండి



ఉదయమాణిక్యంలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి అభ్యర్థించారు. బుధవారం ఎర్రావారిపాళెం మండలం ఉదయమాణిక్యం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మోహిత్ అన్నను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత పెదనాన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలకు దక్కుతుందన్నారు. చేసిన సాయం, అభివృద్ధిని చూసి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెవిరెడ్డి కుటుంబంతోనే అభివృద్ధి



యడమవారిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చెవిరెడ్డి కుటుంబంతోనే సాధ్యమని వైఎస్‌ఆర్ సీపీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని 13 పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని, ఎంపీగా రెడ్డెప్పను ఫ్యాను గుర్తుపై బటన్ నొక్కి గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి జనం జేజేలు



కందులవారిపల్లిలో ప్రచారం చేస్తున్న శ్రీనివాసులురెడ్డి, రాజయ్య



శానంబట్లలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్న నేతలు



ఏ.రంగంపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్‌ఆర్ సీపీ నేతలు

- ఎక్కడ చూసినాజగన్ నినాదం
- ఇంటికే పథకాలు పంపిస్తున్న సంక్షేమ సారథికి అండగా ఉంటాం
- మండలంలో స్థానిక నేతల ప్రచారాలకు వెల్లువెత్తుతున్న మద్దతు

చంద్రగిరి: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం అహర్నిశలు శ్రమించి, ప్రతి పథకాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జనం జేజేలు పలుకుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మండల వ్యాప్తంగా స్థానిక నాయకులు ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం మండలంలోని అన్ని పంచాయతీల్లో నాయకులు ప్రచారాలను చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మీకు మంచి జరిగుంటేనే జగనన్నకు అండగా నిలవండంటూ నాయకులు ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. మండల పరిధిలోని శానంబట్ల గ్రామంలో బుధవారం సాయంత్రం సర్పంచ్ యశోద, శంకర్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ అరగొండ చంద్రశేఖర్‌రెడ్డి, రామభద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారాన్ని హోరెత్తించారు. యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, జగన్నినాదాలతో మద్దతు తెలిపారు.

చేసిన మేలు మరువలేం

కరోనాలాంటి విపత్కర కాలంలో ఇప్పుడు వస్తున్న ఏ నాయకుడూ మా బాగోగులు చూసిన వారు లేరని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సొంత కుటుంబ సభ్యుల్లా తమకు అండగా నిలిచారంటూ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా నిత్యావసర సరుకులు, ఆనందయ్య మందులు, కూరగాయలు, విటమిన్ ట్యాబ్లెట్లు, శానిటైజర్లు, మాస్కులు ఇలా అనేక విధాలుగా తమ కుటుంబాలను ఆదుకుని పునర్జన్మను ఇచ్చారంటూ భావోద్వేగానికి లోనవుతున్నారు. ఎన్నికల రావడంతో మీకు అది చేస్తాం.. ఇది చేస్తామంటూ మోసం చేసేందుకు రాజకీయ పార్టీల నాయకులు వస్తున్నారని, జరిగిన మేలును గుర్తించుకుని రానున్న ఎన్నికల్లో మాకు పని చేసే నేతనే ఎన్నుకుంటామంటూ ఓటర్లు చెబుతున్నారు.

అందుబాటులో ఉండే నాయకుడే కావాలి

నియోజకవర్గంలోనే కాపురం ఉంటూ.. ఏ కష్టం వచ్చినా పరుగెత్తుకువచ్చేలా నిత్యం అందుబాటులో ఉండే నాయకుడినే ఈ సారి కూడా ఎన్నుకుంటాం అంటూ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో తమకు ఎంతో మేలు చేకూరుందిని, గ్రామాల రూపరేఖలు మారాయంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వాటర్‌ప్లాంట్లు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, బీటీ రోడ్లు, రచ్చబండలు, మహిళా భవనాలు, కమ్యూనిటీ హాలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు తమ కళ్లెదుటే ఉన్నాయంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పండుగ వచ్చిన, కష్టం వచ్చినా మాతోనే ఉండే నాయకుడికే ఈ సారి కూడా అండగా ఉంటామంటూ స్పష్టం చేస్తున్నారు. ఎన్ని తాయిలాలు ఇచ్చినా, ఎంత ప్రలోభాలకు గురి చేసినా చివరకు మాత్రం ఓటు తమకు మేలు చేసిన వారికేనని, సంక్షేమ పథకాలు, వలంటీర్ల వ్యవస్థను నిలుపుకునేందుకు మా నిర్ణయం ఓటుతోనే చెబుతామంటూ ఓటర్లు స్థానిక నాయకులకు చెబుతుండడంతో వారు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి కోటపై వైఎస్‌ఆర్ సీపీ జెండా రెపరెపలాడుతుందంటూ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ప్రాణం ఉన్నంత వరకూ వైఎస్‌ఆర్ సీపీలోనే..



ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్ సీపీలో చేరిన నెత్తకుప్పంవాసులు

తిరుపతి రూరల్: ప్రాణం ఉన్నంత కాలం వైఎస్‌ఆర్ సీపీలోనే కొనసాగుతామని రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం పంచాయతీ ఎల్వీ పురం(కట్లకనం)కు చెందిన వైఎస్‌ఆర్ సీపీ సానుభూతిపరులు పేర్కొన్నారు. బుధవారం తుమ్మలగుంట తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో కండువాలు కప్పుకొని పార్టీకి నిజమైన విధేయులమని స్పష్టం చేశారు. ముందస్తు సమాచారం లేకుండానే మాట్లాడాలని పిలిచి టీడీపీ కండువాలు కప్పారని వాపోయారు. ఇలాంటి చర్యలను తాము వ్యతిరేకించామన్నారు. అందుకు వారు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్‌ఆర్ సీపీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వంలోనే పని చేస్తామని వెల్లడించారు. బలవంతపు పార్టీ ఫిరాయింపులతో బలం ప్రదర్శించాలని అనుకోవడం అవివేకమని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. తన చిన్నప్పటి ఎద్దు, కప్ప కథను గుర్తు చేసుకున్నారు. బలవంతంగా ఉండే ఎద్దును చూసి కప్ప కూడా అంత స్థాయికి రావాలని ఊపిరి బిగపట్టి చివరకు ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఇలాంటి బలప్రదర్శనలకు దిగరాదని, దిగితే కప్ప గతి పడుతుందని హితవు పలికారు. వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, సానుభూతిపరులు భార్గవి, నాగమణి, సంపూర్ణమ్మ, పద్మ, గౌరమ్మ, వెంకటమ్మ, గోవిందమ్మ, గురమ్మ, అమ్మణ్ణమ్మ, జ్ఞానమ్మ, ధర్మారెడ్డి, ధనలక్ష్మి, రాజమ్మ, మునిలక్ష్మి, గీత, సాకేలే, సుమతి, కృష్ణయ్య, బుచ్చిరెడ్డి, సావిత్రమ్మ, దేవి, అరుణారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

యువనేతకే ఓటు

నవతరం యువత యువనాయకులకే పట్టం కట్టాలని కోరుకుంటోంది. అందుబాటులో ఉండే నాయకులు, స్థానికత వైపు ప్రస్తుత యువతరం చూస్తోంది. ఉన్నత విద్యావంతుడై, అండగా నిలిచే నేత కోసం ఎదురు చూస్తున్నారు. తమ ఓట్లు గంపగుత్తగా వేసి సమర్థుడైన, మేలు చేసే నాయకుడిని ఎన్నుకోవాలని చంద్రగిరి యువతీయువకులంతా సిద్ధంగా ఉన్నారు. – చంద్రగిరి

“

పేదలకు అండగా నిలిచేవారే నాయకులు



పేదలకు అండగా నిలవడం అంటే వారి ఆర్థిక పరిస్థితులను గుర్తించాలి. వారికి సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం మరింత కాలం అధికారంలో ఉంటుంది. అలాంటి ప్రభుత్వాన్నే అధికారంలోకి తెచ్చుకోవాల్సి ఉంది. నాతో పాటు మా కుటుంబ ఓట్లు అన్ని వారికే వేస్తాం.

– గోవర్ధన్, చిన్నగొట్టిగల్లు

విద్య, వైద్యంపై ఆలోచించే వ్యక్తికే .....



ప్రభుత్వం ప్రజల్లో మార్పు తీసుకురావాలి. అందుకు అవసరమైన విద్య, వైద్యంపై ఆలోచించి పాలన చేపట్టాలి. అలాంటి ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలోకి రావాలి. విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా అనేక కుటుంబాలలో మార్పుతోపాటు ఆలోచన ధోరణి మారుతుంది. వైద్యం అందుబాటులోకి రావడం ద్వారా అనేక మంది దీర్ఘకాలిక రోగుల నుండి సాధారణ జబ్బు చేసినా ప్రభుత్వం ఉందన్న ధైర్యం బతికిస్తుంది. అందుకే ఆ పాలన అందిస్తున్న వ్యక్తికే ఓటు వేస్తాం.

– ప్రవీణ్‌కుమార్, భాకరాపేట

విద్యకు ప్రాధాన్యమిచ్చే నాయకుడికే మా ఓటు



ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధనతోపాటు సరైన మౌలిక సదుపాయాలు కల్పించే నాయకుడై ఉండాలి. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపాలి. నిరుద్యోగులకు ఉద్యోగ అర్హత సాధించేందుకు శిక్షణ ఇప్పించి ప్రోత్సహించాలి. ఎలాంటి స్వార్థం లేకుండా నిరుపేదల చదువును ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందించాలి. విద్యకు ప్రాధాన్యం కల్పించే నాయకుడికే పట్టం కడతాం.

– రాహుల్‌రెడ్డి, కుప్పంబాదూరు, రామచంద్రాపురం

యువతను ఆదుకునే నాయకుడు కావాలి



యువత నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా ఉండేందుకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకునే నాయకుడై ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్య, ఉపాధి అకవాశాలు కల్పించాలి. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని రూపుమాపాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక విద్యను అందించడానికి కృషి చేసే నాయకుడు కావాలి. పోటీ పరీక్షల్లో రాణించడానికి కావాల్సిన వనరులను సమకూర్చే వారై ఉండాలి. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే నాయకుడికే మా ఓటు.

– తరుణ్‌రెడ్డి, కుప్పంబాదూరు, రామచంద్రాపురం

సరైన నాయకుడికే నా ఓటు



యువత అభివృద్ధి చెందడం రాష్ట్రానికి, దేశానికి చాలా అవసరం. అలాంటి యువతకు అండగా ఉంటూ, అన్ని రకాలుగా ప్రోత్సహించే వారికే నా మొదటి ఓటును వేస్తాను. అన్ని రంగాల్లో యువత రాణించాలని పథకాలు ప్రవేశ పెట్టి, అవకాశాలు కల్పించి యువతపై బాధ్యత కలిగిన నాయకుడికి నా మద్దతు తెలుపుతాను. రాజకీయ లబ్ధి కోసం యువతకు ఆశ చూపి గద్దెనెక్కిన తరువాత మోసం చేసే నాయకుడికి నేను ఓటు వేయను. మొదటి సారిగా నేను వేసే ఓటు నాతో పాటు నాలాంటి ఎందరో యువకుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేస్తాను. స్వలాభం కోసం, రాష్ట్రాన్ని దోచుకునే నాయకులకు నేను ఓటు వేయను.

– ఇ.మునీశ్వర్, మద్దినాయనపల్లి, పాకాల మండలం

రాజకీయాల్లో యువతకు అవకాశం కల్పించాలి



యువతను ఓటర్లుగా కాకుండా ఎమ్మెల్యేగా కూడా ఎన్నుకోవాలి. నేటి తరం యువత చదువుతోపాటు సమాజంపై స్పష్టమైన అవగాహనతో ఉంది. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం యువ నాయకులు రావాలి. నైతిక విలువలు కలిగి, సిద్ధాంతాలే ఊపిరిగా జీవించే వారికే నా తొలి ఓటును వేస్తాను. యువకులు రాజకీయాల్లోకి రావడం ద్వారా చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించేందుకు మంచి అవకాశం లభిస్తుంది. మొదటి సారి ఓటు వేస్తున్న ప్రతి ఒక్కరూ ఆలోచించి, మన కోసం, మన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ..ప్రజల కోసం పరితపించే యువ నాయకులను ఎన్నికోవాలి.

– సుప్రియ బాలాజీ, చంద్రగిరి

యువతను ప్రోత్సహించే వారికే నా ఓటు



యువతను ప్రోత్సహించి, ఆదరించి అభివృద్ధికి పాటుపడే నాయకుడికే నేను ఓటు వేస్తాను. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే నాయకుడు రాష్ట్రానికి అవసరం. ఇచ్చిన మాటకు కట్టుబడి, యువతకు అన్ని సదుపాయాలు చేసే నాయకుడికే నా ఓటు. యువతకు అన్నలాగా వ్యవహరించి, మామయ్య లాగా బాధ్యత మోసే నాయకుడు రాష్ట్రానికి అవసరం. అంతే కాని తప్పుడు వాగ్దానాలు, తప్పుడు ప్రచారాలు చేసే నాయకుడికి నేను ఓటు వేయను. రాజ్యాంగం నాకు ఓటు ద్వారా కల్పించిన ఈ అవకాశాన్ని పవిత్రంగా భావిస్తాను. ఓట్ల కోసం, యువతను మొసం చేసే నాయకుడికి ఓటు వేయను.

– సి.పవిత్ర, పెరుమాళ్లగుడిపల్లి, పాకాల మండలం

పట్టభద్రుడిని గెలిపించుకుంటేనే మేలు



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటనే వజ్రాయుధాన్ని మొట్టమొదటి సారిగా ఉపయోగించుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా ఓటును కులానికో.. మతానికో వేసి వృథా చేయకుండా, యువతకు మేలు చేసే అభ్యర్థికే వేసి వినియోగించుకుంటాను. ఉన్నత చదువులు చదువుకుని, నిరంతరం ప్రజలతో మమేకంగా ఉంటే పట్టభద్రుడైన అభ్యర్థిని గెలిపించుకుంటే యువతకు మేలు చేకూరుతుంది. ప్రజలకు కష్టాలొస్తే పారిపోయి.. ఆపై చుట్టపుచూపుగా వచ్చే నాయకులు మాకొద్దు. కష్టసుఖాల్లో అండగా నిలివడంతో పాటు మెగా జాబ్‌మేళాలు, నిరుద్యోగులకు ఉపాధి కొలువులు అందించే నాయకులు కావాలి. అప్పుడే నిరుద్యోగులకు ఉపాధి కలిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి వైపు దూసుకెళ్తుంది. వచ్చే ఎన్నికల్లో అటువంటి అభ్యర్థినే ఎన్నుకుంటాను.

– నంద వర వెంకట ప్రసాద్, ఏ.రంగంపేట, చంద్రగిరి

విలువలతో కూడిన నాయకుడిని ఎన్నుకుంటాను



రోజుకో హామీ, పూటకో మాటలతో ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు దండుకుంటున్నారు. అలాంటి నేతలకు ఓటుతో సరైన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. మొట్టమొదటి సారిగా ఓటు వేసే అవకాశం నాకు రావడం ఆనందంగా ఉంది. విలువలతో కూడిన నాయకుడిని ఎన్నుకునేందుకే నా ఓటును అస్త్రంలా ఉపయోగించుకుంటాను. ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ వెన్ను దట్టి భరోసా ఇచ్చే నాయకుడు ఎమ్మెల్యే ఉండాలి. అలా కాకుండా ఎన్నికల సమయంలో ఉత్తుత్తి హామీలు ఇచ్చి మభ్యపెట్టే నేతల వలలో యువత పడొద్దని కోరుతున్నా.

– నితీష్ యాదవ్, అరిగెలవారిపల్లి, చంద్రగిరి